



ఈ కథలోని పాత్రలు మూడే- నేను, శ్రీహరి, ఘవులు.

మేం ముగురమూ ఒకే వూళ్లో పుట్టారి. రాఘవులు మాయిద్దరితో టు ఎలిమెంటరీస్కూ అయిదో రగతి వరకూ చదువు ని ఆతరు త మానేశాడు. కార ం ఆతరు త చదువుకోగలిగే శక్తి లేక పోవడం. శ్రీహరి నాతో బాటు బి. ఏ వరకూ చదువుకున్నాడు. ఇక్కడో చిన్నమాట! నిజానికి హైస్కూల్లో పదో తరగతివరకూ శ్రీహరి నాకు సీనియర్. పదో తరగతిలో నాతో కలుసుకున్నాడు. ఇంటర్ ముగిసేసరికి నాకు జూనియరయ్యాడు. నేను ఎమ్.ఏ. ఫైనల్ కి

**శ్రీహరి ఇలాంటి సమయంలో అతడి నింతటి చిన్న పని కోసం టౌనుకెందుకు పంపాలి? అతడి నెదిరించే ధైర్యం లేక ఇలావచ్చాడా రాఘవులు అతడింతటి పిరికివాడా? అతడి పిరికితనానికి కారణమేమిటి?-ఏమీ అర్థంకావడంలేదు.**

ప్రవేశించేసరికి బి.ఏ. పరీక్షల రాక్షసితో పోరాడీ, పోరాడీ, ఆ సంగ్రామంలో ఆ రాక్షసే తలవొంచవలసి వచ్చినట్టుగా అంతటితో చదువుకో ఫుల్‌స్టాప్ పెట్టేశాడు.

ఇక ప్రస్తుతానికొస్తాను.

నాపేరు కృష్ణమూర్తి. ఎమ్.ఏ. ఫైనల్ చదువుతూవున్నాను. మా నాన్నగారు మావూర్లోనే ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా పనిచేస్తున్నారు. తిండిగింజలు కొనవలసిన అవసరం లేనంత మాత్రం భూమి మాకుండడం వల్ల యింతవరకూ చదువుకో గలుగుతున్నాను. పైగా మానాన్నగారికి నేనొక్కడినే సంతానాన్ని కాబట్టి కొంతమేలయ్యింది. లేకపోతే చదువుకోగలిగివుండేవాణ్ణి కానేమో. ఈ సంవత్సరం గడచిపోతే సంవత్సరాల తరబడి మూలబడి మ్రగ్గుతున్న నిరుద్యోగసంఘంలో నాకూ సభ్యత్వం కలిగే అదృష్టం లభిస్తుంది.

తరువాత మా శ్రీహరి. రంగస్వామిగారి అబ్బాయి. రంగస్వామి పెద్ద భూస్వామి. ఆయనగారి ఏకైక సంతానం శ్రీహరి. అప్పుడే విమానం దిగివచ్చిన దొరగారి వేషభాషలతో, దాదాపు అలాంటి దొరలమధ్యే కూర్చుని, కాడిలాక్ కార్లగురించీ, ఖరీదైన టీవీ సెట్లగురించీ, రాష్ట్ర ముఖ్య నగరాల్లోని ఏర్‌కండీషను హోటళ్ళ గురించీ, హాలీవుడ్‌తారల అందచందాలగురించీ కబుర్లుచెబుతూ ఒకదానివెంట మరొకటిగా సిగరెట్లను (ఖరీదైనవేనని చెప్పవలసిన అవసరం లేదు) కాల్చిపారేసేవ్యక్తి మీకెవరైనా కనబడితే—అతడే మా శ్రీహరని మీరు తెలుసుకోవచ్చు. అంతటిధనవంతుడికీ, నాకూ స్నేహం కలగడం — అందులోనూ అతడి ముందు కాకిబంగారంలా వెలవెలబోయే నాకూ, అతడికీ మధ్య స్నేహబంధం ఏర్పడడం విచిత్రమే! ఇప్పుడు అతడి భాషలో చెప్పాలంటే—ఆయనగారిప్పుడు జీవితాన్ని అనుభవిస్తున్నాడు.

ఇక చివరివాడు—అంటే మూడవవాడు రాఘవులు. 'లాస్ట్, బట్‌నాట్ ది లీస్ట్' అనవచ్చు. అయినా కోహినూరు వజ్రం గురించి చెప్పిన తరువాత కొండరాతి గొప్పతనాన్ని వర్ణించబోతే ఎలా వుంటుంది? సూర్యుడు ముందు దివిటీలా వెలవెల బోతుంది. అయినా ఫరవాలేదు ఈ కథలో రాఘవుల పాత్ర చిన్నదేమీగాదు. నిజానికి కథానికా దృష్టితో మాత్రమే చూస్తే శ్రీహరి కంటే రాఘవులు ఎక్కువ ముఖ్యమైనవాడు. రాఘవులు తండ్రి రంగయ్య శ్రీహరివాళ్ళ పొలాల్ని కౌలుకు పండించే రైతుల్లో ఒకడు. శ్రీహరి యింటిలోని చిల్లర మల్లర పనులు చేసిపెటడం అతడికి జీతభత్యాలు లేని వుద్యోగం. చ[illegible] ప్రమానుకున్న రాఘవులుకు రెక్కలొచ్చినట్టుగా అనిపించేసరికి యింక తన అవసరం తీరిపోయినట్టుగా [illegible]తం చాలించాడు రంగయ్య. పెళ్ళికెదిగిన చెల్లెళ్ళిద్దరు, ఎలిమెంటరీ స్కూల్లో చదువుకుంటున్న తమ్ముళ్ళిద్దరూ, అమ్మ, అవ్వా, తాత — వీళ్ళందరి బాధ్యతా అతడిపైనే పడింది. కౌలుకుచేసే భూముల్లోని తన వాటాతో రాఘవులు సంసార రథాన్ని ఈడుస్తున్నాడు. కనబడే ప్రతి వ్యక్తిముందూ తలవొంచే వినయం, కష్టపడి తినాలనే నిజాయితీ అతడిసొత్తు. అప్పట్నుంచి శ్రీహరి యింట్లో జీతభత్యాలులేని వుద్యోగం కూడా అతడికి సంక్రమించింది.

మా ముగ్గురి పరిచయమూ ముగిసింది గదా!

ఇక ఆలస్యమెందుకూ?

అసలు కథలోకి అడుగుపెట్టండి-

* * *

నేనేదో పెద్ద తెలివైన వాడినయినట్టు—ఎదుటివాళ్ళకి జ్ఞానబోధ చేయదలచుకోకపోతే యింతకథ జరిగివుండేదిగాదు.

అయినా ఈ కథ ఎందుకు జరిగిందన్నదిగాదు ప్రశ్న. ఎలా జరిగిందన్నదే కావాలి. పెళ్ళి మధ్యలో నాసొద మీకెందుకు? జరిగింది జరిగినట్టుగా చెప్పేస్తాను.

ప్రతివ్యక్తీ సోమవారం నుంచీ ఆదివారం కోసం ఎదురు చూస్తూ వుంటాడు. కారణం ఆరోజు సెలవు కాబట్టి. ఆరోజువాళ్ళు కిష్టమైనట్టుగా వాళ్ళు జాలీగా గడిపేస్తారు. నాకూ ఆదివారం ఆనందంగానే గడపాలని వుంటుంది.

ఉదయం పది, పదిన్నర వరకూ నిద్రపోయి, తరువాత నిద్రలేచి, నిదానంగా పన్నెండింటికి స్నానం, షేవింగులాంటి కార్యక్రమాలు ముగించి ఏకంగా భోజనం చేయడం నాకెంతో యిష్టం. తరువాత సాధారణంగా మ్యాట్నీషోకి వెళ్ళిపోయేవాణ్ణి. కానీ ఆ ఆదివారం నా ఆనందానికి భంగం కలిగించినవాడు రాఘవులు.

ఉదయం ఎనిమిది గంటలకంతా నన్ను కుదిపి,కుదిపి, నిద్రలేపేశాడు రూమ్మేటు. కళ్ళు తెరిచి చూసేసరికి నాకోసం ఎవరో వచ్చారు. చూడమన్నాడు. లేచిచూసేసరికి ఎదురుగా రాఘవులు కనిపించాడు. అతడింతకు మునుపెప్పుడూ నా దగ్గరికి వచ్చినవాడుకాడు. కూర్చోమన్నాను కుర్చీచూపెడుతూ.ఫరవాలేదన్నాడు మరేం ఫర్వాలేదు, కూర్చోమన్నాను. క్రిందనే, నేలపైనేకూర్చోబోయాడు ఈ రాఘవులుతో వచ్చిన చిక్కే అది నాతోబాటూ ఒకే తరగతిలో నేలపైన కూర్చుని, సమాన హోదాతో చదువుకున్నాడు. కానీ కాస్త పెద్దవాడై, తనను తాను పోషించుకునే స్థితికి వచ్చేసరికి అతడెందుకో నన్నమితం గాగౌరవించడంమొదలు పెట్టాడు. అతడిలో నాకు నచ్చని విషయం అదే! బ్రష్‌పైకి పేస్టువేసుకుంటూ అతడలా రావడానికి కారణమడిగాను. 'చిన్న పనుంది. ముఖం కడుక్కొని రమ్మ'న్నాడు నవ్వుతూ.

టవలూ, సోపూ అందుకుని బాత్ రూములోకి వెళ్ళిపోయాను. స్నానం చేస్తూ వుండగా రాఘవులు దాదాపు వారం రోజులక్రితం పోస్టులోపంపిన పెళ్ళి పత్రిక గుర్తుకొచ్చింది. అతడి చెల్లెలికి పెళ్ళట! నన్ను మరచిపోకుండా ఆహ్వానం పంపిన బాల్య మిత్రుడిపైన ఎంతో అభిమానం కలిగింది.

స్నానం గూడా ముగిసింది. మా హాస్టల్లోని మెస్‌లో 'గెస్ట్'లను 'అలౌ' చేయరు. అందువల్ల బట్టలువేసుకొని, యిద్దరమూ కలిసి హోటలుకు బయలుదేరాము.

టిఫిన్ తింటూ వుండగా అడిగాను-"మీ చెల్లెలి పెళ్ళికి ఏమైనా కొనవలసి వచ్చావా రాఘవులూ ?" అని.

"కాదు. శ్రీహరి బాబుగారు పంపారు నన్ను" అన్నాడు.

"నా దగ్గరికా?"

"అవును. టైలరు దగ్గరకుట్టడం కోసరం బట్టలిచ్చినారంట! నన్ను అర్జెంటుగా తెమ్మన్నారు. నాకీప్లేసు అంత బాగా తెలియదు. మీ దగ్గరికి వెడితే తీసిస్తారని సెప్పారు..."

ఏ టైలరు దగ్గరిచ్చాడని అడిగాను.

జేబులోంచి ఓ రశీదు కాగితం తీసిచ్చాడు.

ఇంతలో ఆ రోజు ఆదివారమన్న సంగతి గుర్తుకొచ్చింది.

"ఆదివారంపూట టైలరింగ్ షాపులు మూసేస్తారు గదా!" అన్నాను.

"అవును. ఆయన గూడా అదే చెప్పినారు. రేపు ఆయన ఏదో మీటింగుకు పోవాలంట! ఆయన రావడానికి కుదర్లేదు. ఏదో పనుందట! నన్ను తీసుకురమ్మని పంపినారు. ఆ అంగడికి పక్కనేవుందంట ఆ టైలరు యిల్లు. ఆదివారమైనా శ్రీహరిబాబుగారి పేరుచెబితే టైలరు యిస్తాడని చెప్పినారు .."

రాఘవులు రాకకు కారణం అర్థమయ్యింది.

బిల్లు చెల్లించి టైలరు దగ్గరికి బయలుదేరాము.

దారిలో మెల్లగా అడిగాను — "నువ్వు పంపిన పెళ్ళిపత్రిక అందింది రాఘవులూ.... అన్నట్టు అదెక్కడో పోయింది. డేట్ మరిచిపోయాను ...పెళ్ళెప్పుడు?"

"ఎప్పుడో ఎక్కడ బాబూ! రేపే గదా?"

ఉలిక్కిపడి అతడివైపు చూశాను.

అతను నవ్వుతున్నాడు.

కాస్సేపు మాటాడలేకపోయాను.

మనస్సులో లెక్కలేనన్ని ప్రశ్నలు—

రేపు చెల్లెలి పెళ్ళి జరుగబోతూ వుండగా యీపని చేయగలిగినంత తీరికగా యితడెలా వున్నాడు?

శ్రీహరి యిలాంటి సమయంలో అతడి నింతటి చిన్న పని కోసం టౌనుకెందుకు పంపాలి?

అతడి నెదిరించే ధైర్యం లేక యిలా వచ్చాడా రాఘవులు?

అతడింతటి పిరికివాడా?

అతడి పిరికి తనానికి కారణ మేమిటి?

నన్ను నేను అదుపులో వుంచు కోవడానికి ప్రయత్నిస్తూ అడిగాను—

"పెళ్ళికి కావలసినఏర్పాట్లన్నీ అయిపోయాయా రాఘవులూ?"

"సగందాకా అయిపోయినాయి బాబూ!" అన్నాడు.

"మిగిలిన సగమెప్పుడు పూర్తి చేస్తావు?"

"మధ్యానానికి యింటికి పోతాను గదా! పోయినాక ఎంత సేపు? సాయంకాలానికి అయిపోతాయి. అయినా పెండ్లి పనులంటే ఎంత జేసినా అంతేడుంటుంది బాబూ!"

"ఆ సంగతి తెలిసేసన్న మాట— నువ్వీపని చేయడానికి వచ్చింది?...."

రాఘవులు జవాబివ్వలేదు.

"ఆ పనులకంటే ఈపనే నీకు ముఖ్యంగా కనిపించిందా రాఘవులూ?" ఆక్రోశించినట్టుగా అడిగాను.

"రెండు పనులూ ముఖ్యమేగద బాబూ! రెండూ చెయ్యాల్సిందే...."

నా మనస్సు ఆ మాటను ఒప్పుకోవడంలేదు....

పెండ్లి పనులకూ, ఈ పనికీ సమాన ప్రాతినిధ్య మివ్వగలిగినంత విశాలహృదయం నాకు లేదు.

"నీక న నాకేం నచ్చలేదు రా వులూ! ఈపని పెండ్లి పనులక ముఖ్యవ టావా?" అని అడిగేశా

చిన్న పిల్లవాడికి నచ్చ చెప్పిన నట్టుగా చెప్పసాగాడు అతను —

"అదిగా బాబూ!, వాళ్ళ ద వల్లనేగా —మేము సుఖంగా తావుండ ము, వేళకింత తినగల వుండావ . వాళ్ళు మాకు కౌలు భూముఇచ్చినారు. తల దాచు దుకు ఇల్లిచ్చినారు. ఆ సంగతి వదిలేయ డి— అసలు నామీద నమ్మకం లేకపోతే అయిదొంద రూపాయల గుడ్డల్ని తీసుక రమ్మని పంపిస్తారు చెప్పండి?"

రాఘవులు మాటల్ని అర్థం కుంటూ వుండగానే టైలరు య చ్చేసింది

"అరె! మీరీరోజు వస్తా తెలియ , సార్! అయినా ప లేదు. అంగడి మూసేసినా యి పని చే నే వుండాను. మీరు రె ట్టుగా న బుగు గంటల కొచ్చేయ డి యిచ్చే ను.." అన్నాడు టైల


ఎం బతిమిలాడినా అం కు గంట ముందయినా య లే నన్నాడ

తిరి హాస్టలుకు వెడుతూవుం గా "నువ్వు వూరికి వెళ్ళు రాఘవు! మీ పె పనులు నువ్వు చేసుకుం వుండు. నే నెలాగైనా వీటిని సా త్రానికి నవూరు చేరుస్తాను. వూరు వెళ్ళే వాళ్లు చాలామ దే వుంటా . వాళ్ళదగ్గర పంపుతా ఆ బాధ త నాది. ను వ్వెళ్ళు" అన్నా .

"ఒ లే బాబూ! గుడ్డలు న

? !

- నియంత, ని





కోకుండాపోతే శ్రీహరి బాబుగారే మైనా అనుకుంటారు" అన్నాడు.

రాఘవులులోవున్న ఈస్వభావాన్ని ఏమనాలి? పిరికితన మనాలా? స్వామి భక్తనాలా? నిజానికి రాఘవులుకు శ్రీహరి వాళ్ళు వూరికే ఏమీ యివ్వడంలేదు. అతడు కష్టపడి పండిస్తున్నాడు. అయినా భూమి వాళ్ళది కావడంవల్ల సగం వాళ్ళకిచ్చి సగం మాత్రమే తాను తింటున్నాడు. అంత మాత్రానికే తాను వాళ్ళకెంతో ఋణపడి పోయినట్టు యితగాడెందు కనుకోవాలి? రేపు చెల్లెలి పెళ్లి జరగబోతుంటే—యితడు ఈ చిన్న పనికోసం యింత సమయం వృధా చెయ్యాలా? అసలు శ్రీహరికి పెట్టెలనిండుగా బటలు మూలుగుతూ తూనే వుంటాయి. ఈ బట్టలే తొడుక్కోని పోకపోతే ఏం మునిగిపోయింది? తన సరదా కోసం యితడి అవసరాన్ని శ్రీహరి ఎందుకు బలి తీసుకోవాలి? అతడిపని ఏం ప్రయోజనం? ఏ పని ముఖ్యమో, ఏ పని ముఖ్యంగాదో రాఘవులుకు తెలియదా? అతడి కెందుకింత అమాయకత్వం? అసలది అమాయకత్వమేనా?

మధ్యాహ్నం హొటల్లో భోజనం పెట్టించాను. నాలుగు గంటలకు టైలరు బట్టలిచ్చేశాడు.

బస్టాండుకు వెడుతూవుండగా నా మనసులోని విషయాలనంతా పెద్ద వుపన్యాసంలా చెప్పేశాను— "చూడు రాఘవులూ! రేపు మీ చెల్లెలి పెళ్ళి చేయబోతున్నావు. అయినా అదిచిన్న విషయంగా భావించి, శ్రీహరికి బట్టలు తీసుకెళ్ళి యివ్వడం ఘన కార్యంగా అనుకుంటున్నావు. పైగా నీపైన అతడికున్న నమ్మకానికి మురిసిపోతున్నావు. నిజానికి నువ్విక్కడికొచ్చింది స్వామి భక్తితోనని అనుకుంటున్నావు. అది స్వామిభక్తి గాదు-భయం. అయినా వాళ్ళపైన భక్తెందుకు చెప్పు. భూములు కౌలు కిచ్చారనా? నువ్వా భూముల్ని కౌలుకు చేయకుండా వదిలేయ్ చూద్దాం—వాళ్ళు పండించుకోగల రేమో! కష్టపడడం వాళ్ళ చేత గాదు. నీడపట్టున కూర్చుని విలాసంగా గడపడం మాత్రమే వాళ్ళకి చేతనయిన పని. అయినా నువ్వు పంట పండించి వాళ్ళకు సగభాగం యిస్తున్నావుగదా! ఇక నీవెందుకు కృతజ్ఞత చూపాలి? వాళ్లు నీకు ఉదారంగా ఏమిచ్చారు మాపెట్టు చూద్దాం! నువ్వుమాత్రం అదనంగా



లాభం

పది రూపాయలు చందా కట్టి క్లబ్‌లో మెంబరయ్యాడు రావు.

"మెంబరుగా చేరడంవల్ల కలిగే ముఖ్యమైన లాభం ఏమిటి?" అడిగాడు క్లబ్ సెక్రెటరీని రావు

"చూడండి రావుగారూ! మీరు మళ్లీ సంవత్సరం వరకు చక్కగా చందా కట్టనవసరం లేదు" అన్నాడు సెక్రెటరీ

-ఎస్. ఎస్. మూర్తి
(సికింద్రాబాదు)

చాలా పనులు చేసిపెడుతున్నావు. అంటే నీ శ్రమను వృధా చేస్తున్నావు వాళ్ళు నీ శ్రమను దోచుకుంటున్నారు. ఈ ప్రపంచంలో శ్రమను దోచుకునే వాళ్ళు ప్రమాదకరమైన దొంగలు, వాళ్ళపైనా నీకు భక్తి? అమాయకపు చీకటిలోంచి వెలుపలికిరా! నిజాన్ని చూడు. ఈ ప్రపంచంలో శ్రీహరి ఎలా పుట్టాడో అలాగే నువ్వూ, నేనూ కూడా పుట్టాము. ఒకరు తక్కువా, మరొకరు ఎక్కువా అన్న తేడా లేవీలేవు. ఈ ప్రపంచంపైన అందరికీ సమానమైన అధికారముంది. ఈ విషయము మరచిపోకు. నీ జీవశక్తిని మరొకరి కోసం వృధా చేయకు" ఆవేశంగా చెబుతున్న నాకు బస్టాండు వచ్చేసిన సంగతి అయిదు నిముషాల తరువాత అర్థమయ్యింది.

అంత సేపూ రాఘవులు నోరు తెరవలేదు.

ఇంతలో బస్టాండులోకి బస్సొచ్చింది.

గబగబా జనమంతా వుట్టలోకి ప్రాకే చీమల మల్లే దూరిపోసాగారు. బట్టల పొట్లాన్ని ప్రాణసమానంగా హృదయానికత్తుకొని లోపలికి దూరిన రాఘవులు కిటికీ పక్కన హోటు సంపాదించుకోగలిగాడు. వెళ్లి ప్రక్కన నిలుచున్నాను.

నవ్వాడు. నాకు జాలేసింది

ఆ అమాయకుడితోనా నేను అంత వరకూ యిష్టమొచ్చినట్టుగా మాటాడింది?

"ఇలా మాటాడవలసి వచ్చి నందుకు మరోలా అనుకోకు రాఘవులూ!" అన్నాను.

చెల్లెలి పెళ్ళికి ఎలాగైనా వీలు కలిగించుకొని రమ్మన్నాడు. నాకు పరీక్షలున్నాయి. రాలేకపోత న్నందుకు మరోలా భావించవద్ద న్నాను.

ఎంత మందలించినా అతడికి మళ్ళీ హితబోధ చేయాలనే వుంది ఎలా అతడికి బోధించగలను? అర్థం చేసుకునే పరిజ్ఞానంతో అతడివైపు జాలిగా చూస్తూ 'నేనిలా నీతో ఏదేదో మాటాడినందుకు ఏమీ అనుకోక్కు రాఘవులూ! బాధగా వుంటే ఈ విషయాలు మనసులో వుంచుకోకు" అన్నాను.

బస్సు కదులుతోంది.

"మీరు మరేం భయపడకండి బాబూ! మీరట్లా అన్నారని శ్రీహరి బాబుతో చెప్పనులెండి .."అన్నాడు రాఘవులు అభయ హస్తమిచ్చి నట్టుగా. ఉలిక్కిపడ్డాను.

రాఘవులు నన్నిలా అర్థంచేసు కున్నాడా? మతిపోయినట్టయింది

నిస్సహాయుడిలా అతడివైపు చూశాను.

నేలపైని దుమ్మునంతా పొగలా పైకి లేపి నా కళ్ళకడ్డంగా పెద్దతెరను ఏర్పరిచిన బస్సులోనుంచి అతడి రూపం నాకు స్పష్టంగా కనిపించ లేదు. ✱

